RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

1st Year Happy Work Anniversary.

Good for Health  Best for Readers  THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 322 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 19 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 322 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 19 November 2025 PAGES : 8 PRICE : 3/-

## నితీశ్ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు, లోకేశ్... ఈ నెల 20న పాట్నాకు పయనం

బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం
ఎల్లుండి సీఎంగా నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం
ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 18)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇరువురు నేతలు ఈ నెల 20వ తేదీన పాట్నాకు వెళ్లనున్నారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నారా లోకేశ్ ఎన్డీఏ కూటమి తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో ఆయన రాష్ట్రంలో పర్యటించి, పలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా, తన పర్యటనలో భాగంగా పలువురు బీహార్ పారిశ్రామికవేత్తలతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని వచ్చిన ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాట్నా వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. 20వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో వారు పాల్గొని నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేయనున్నారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 18)
అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మా ను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబరు 30లోపు హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం."2026 మార్చి నాటికి -మిగతా 2లో

## వైజాగ్ 'స్టీల్'కు ఢోకా లేదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 18)
'విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైకాపా రాజకీయం చేస్తోంది. భాగస్వామ్య సదస్సు విజయం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తోంది. స్టీల్‌ప్లాంట్‌కు ఢోకా లేదు. దాని పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లు ఇచ్చింది. కష్టకాలంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు అందరూ సహకరించాలి. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. వైకాపా నాయకులకు రాళ్లు వేయడం అలవాటుగా మారింది' -మిగతా 2లో

# నేడు 'పీఎం కిసాన్- అన్నదాతా సుఖీభవ' నిధుల విడుదల



కమలాపురంలో కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు
46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 18)
పీఎం కిసాన్-అన్నదాతా సుఖీభవ నిధులు ఈ నెల 19న విడుదల కానున్నాయి. రైతుల ఖాతాల్లోకి కేంద్రం రూ.2 వేలు, రాష్ట్రం రూ.5 వేల చొప్పున జమ చేయనున్నాయి. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46.86 లక్షల మంది కర్షకుల ఖాతాలకు రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,135 కోట్లు జమ చేస్తామని ప్రభుత్వం పీఎం కిసాన్-అన్నదాతా సుఖీభవ కింద ఆగస్టులో మొదటి విడతగా రూ.3,174 కోట్లు విడుదలయ్యాయి. రెండు విడతల్లో కలిపి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి రూ.6,309.44 కోట్లు వెచ్చిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాల్లో కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని సీఎం చంద్రబాబు సూచించారు. -మిగతా 2లో

## తయారీరంగం బలోపేతానికి ఏపీ ప్రభుత్వం కృషి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 18)
తయారీరంగంతో ముడిపడిన అనుబంధ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ ప్రారంభమైన 22వ సీఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమిట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు సేవల రంగంలో బలంగా ఉన్న భారతదేశం ఇకపై తయారీ రంగంలోనూ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. -మిగతా 2లో

## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు: నారా లోకేశ్

గూగుల్ ప్రాజెక్ట్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య
గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 18)
ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో -మిగతా 2లో

## విజయవాడలో మావోయిస్టుల కలకలం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 18)
విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. నగర శివారు కానూరు కొత్త ఆటోనగర్‌లో కేంద్ర బలగాలు సోదాలు చేపట్టాయి. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 27 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ భవనాన్ని షెల్టర్‌గా చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. అరెస్టయిన మావోయిస్టుల్లో 12 మంది మహిళలు, నలుగురు కీలక హోదాల్లోని వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. 11 మంది సానుభూతిపరులు, మిలీషియా సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది. నాలుగు చోట్ల డంప్‌లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు విస్తృతంగా గాలింపు చేపట్టారు.

**కూలీ పనుల కోసమని చెప్పి..**

స్థానిక పోలీసుల సాయంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ బలగాలు కొత్త ఆటోనగర్‌ను ఆధీనంలోకి తీసుకుని సోదాలు చేస్తున్నాయి. భవన యజమాని కోసం పోలీసులు ఆరా తీశారు. అతడు నెలన్నర నుంచి విదేశాల్లో ఉంటున్నట్లు తెలిసింది. పది రోజుల క్రితం ఈ ప్రాంతానికి మావోయిస్టులు వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కూలీ పనుల కోసం వచ్చామంటూ, అద్దెకు ఉంటామని మావోయిస్టులు ఈ భవనంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వాచ్‌మెన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. -మిగతా 2లో

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా ఉంటాం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 18)
బోధన ఆసుపత్రులతోపాటు జిల్లా, సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, ఇలాగైతే రోగులకు మెరుగైన వైద్య సేవలు ఎలా అందుతాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. వైద్యుల హాజరు, రోజువారీ చేసే ఓపీ పరీక్షల వివరాలతో నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయంలో సోమవారం ప్రభుత్వ వైద్యశాలలు, వైద్యుల పనితీరుపై మంత్రి సమీక్షించారు. ముఖ ఆధారిత హాజరులో కొందరు తప్పుడు పద్ధతులు అనుసరించి విధులకు గైర్హాజరు అవుతున్నారని, సంజాయిషీ నోటీసులు ఇస్తున్నా మార్పు కనిపించడంలేదని అసహనం వ్యక్తంచేశారు. బోధనాసుపత్రుల్లో పనిచేసే



అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తికరంగా లేదన్నారు. బోధన ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఇతర కీలక హోదాల్లో ఉన్నవారి జాబ్‌చార్ట్, పనితీరూ పరిశీలించాలని ఆదేశించారు. బాధ్యతతో విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బందిని నెలవారీ గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ ఆయుష్మాన్ భారత్ ఐడీల ద్వారా రోగులకు చికిత్స జరిగేలా చూడాలని, క్యాన్సర్ చికిత్స వివరాలు నోటిఫైబుల్ రిజిస్ట్రీ ద్వారా ఆయా యాజమాన్యాలు వెల్లడించాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్: ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 18)
అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6.30-7.00 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా



ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ -మిగతా 2లో

# శిశు మరణాలపై సమీక్ష



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)

శిశు మరణముల పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కమల సమక్షంలో శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్వజన ఆసుపత్రి ఒంగోలు నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మాట్లాడుతూ 0- 5 సంవత్సరముల పిల్లలందరికీ విధిగా అన్ని వ్యాధులు తప్పనిసరిగా ఇవ్వవలసిందిగా ఆదేశించినారు పుట్టుకతో లోపాలు గల పిల్లలను గుర్తించి వారిని సమీపంలోని డైస్ సెంటర్ నందు తగు చికిత్స చేయించవలసిందిగా ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం వారు సరఫరా చేయు సముతల ఆహారమును ప్రతి బిడ్డకు సకాలంలో అందే విధంగా చూడవలెను ఏమైనా సమస్యలు ఉన్నచో సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏరియా హాస్పిటల్లో గాని లేదా సర్వజన ఆస్పత్రిలో గాని సకాలంలో చూపించి సరైన వైద్యము అందించవలసిందిగా ఆదేశించారు. ఎయన్యమ్‌లు శిశువుల టీకాలు వివరములు ఎంసిపి కార్డు నందు నమోదు చేసి ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. సర్వజన చిన్న పిల్లల విభాగం డాక్టర్లు డాక్టర్ రవితేజ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ చంద్రశేఖర్‌లు పాల్గొని ఈ సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో శిశు మరణాలు సంభవించకుండా చూడాలని సమీక్షకు హాజరైన వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు.

## మొదటి పేజీ తరువాయి

# నేడు 'పీఎం కిసాన్- అన్నదాతా సుఖీభవ' నిధుల విడుదల

**రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం :** నిధుల విడుదల కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 10 వేలకు పైగా రైతు సేవా కేంద్రాల్లో(ఆర్ఎస్‌కే) ప్రత్యక్ష ప్రసారం చేయాలని సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. 'రైతుల ఖాతాల్లోకి నిధులు మాత్రమే కాకుండా.. వ్యవసాయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు కూడా అందులో వివరించేలా కార్యక్రమం రూపొందించి ప్రసారం చేయాలి. అగ్రిటెక్, డిమాండ్ ఉన్న పంటల సాగు, మార్కెట్ సౌకర్యాల పెంపు, ప్రకృతి సేద్యం, భూసార పరీక్షలు, పంట ఉత్పత్తులకు ఆహారశుద్ధి ద్వారా అధిక ధర లభించేలా చేయడం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలి' అని సూచించారు.

**రైతుల ఫోన్లకు ముందే మెసేజ్‌లు పంపండి: అచ్చెన్నాయుడు**

పీఎం కిసాన్-అన్నదాతా సుఖీభవ నిధుల విడుదలకు సంబంధించి రైతుల ఫోన్లకు ఒకరోజు ముందే మెసేజ్‌లు వెళ్లాలని అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి సోమవారం ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'రైతుల సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నంబరు అందుబాటులో ఉంచాలి. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యుటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలి. తొలి విడతలో నగదు జమకాని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్నవారికి అందేలా చూస్తాం" అని అచ్చెన్నాయుడు చెప్పారు.

# తయారీరంగం బలోపేతానికి ఏపీ ప్రభుత్వం కృషి

ఎంఎస్ఎంఈల్లో చిన్నస్థాయి పరిశ్రమలు మధ్యస్థాయికి, మధ్యస్థాయిలో ఉన్న సంస్థలు పెద్దగా ఎదగడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. భారతీయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌లో ఆమోదం పొందడానికి అవసరమైన ప్రామాణీకరణ, ధ్రువీకరణపై దృష్టి సారించాలన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల నుంచి భారతీయ ఎంఎస్ఎంఈలు గరిష్ఠ ప్రయోజనం పొందేలా మార్గనిర్దేశం చేయాలని సీఐఐని కోరారు.

# ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు: నారా లోకేశ్

పంచుకున్నారు. రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

# విజయవాడలో మావోయిస్టుల కలకలం

**ఇంటెలిజెన్స్-ఆక్టోపస్ బృందాల జాయింట్ ఆపరేషన్: ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

విజయవాడ ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఇంటెలిజెన్స్, ఆక్టోపస్ బృందాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టినట్లు కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. కచ్చితమైన సమాచారంతో సోదాలు చేశామన్నారు. విజయవాడతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల సోదాలు నిర్వహించామని, మావోయిస్టులకు సంబంధించి 5 జిల్లాల్లో ఆపరేషన్ జరుగుతోందని చెప్పారు. "ఆటోనగర్‌లోని కానూరులో మావోయిస్టులు షెల్టర్ తీసుకున్నట్లు సమాచారం వచ్చింది. వారందర్నీ అదుపులోకి తీసుకున్నాం. పట్టుబడిన వారిలో ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారున్నారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సెక్రటరీ తిప్పిరి తిరుపతి బృందాన్ని పట్టుకున్నాం. పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన సమాచారం రేపు చెబుతాం"అని అన్నారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడలో జరిగిన సోదాల్లో ఇప్పటి వరకు మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏపీలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్: ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా

సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..

దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం." అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే.. మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించారని గతంలో అమిత్ షా పేర్కొన్న సంగతి తెలిసిందే. హింసను, ఆయుధాలను వదిలేసి వారు లొంగిపోవాలని లేకపోతే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మారేడుమిల్లి ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

# వైజాగ్ 'స్టీల్'కు ఢోకా లేదు

అని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు చరిత్ర సృష్టించిందని, గూగుల్ రాకతో రాష్ట్ర ముఖచిత్రం మారబోతోందన్నారు. జగన్ పాలనలో మంచి పరిశ్రమ ఒక్కటైనా కార్యకలాపాలను ప్రారంభించిందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటానని గంటా సవాలు విసిరారు. జగన్‌కు పారిశ్రామికవేత్తలంటే ఎలర్జీ అని విమర్శించారు.

# మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పీసిపల్లి, నవంబర్ 18)

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శీలంవారిపల్లి లోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా సాధికారత పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సమతుల్య పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమం లో కౌలూరి రఫియా, కొట్టె ప్రసన్న, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ 39 మంది లబ్ధిదారులకు

## రూ.26.73 లక్షల రూపాయలు అందజేత



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 18)

పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో 25వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను 39 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.26.73 లక్షల రూపాయలు విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పేద వర్గాల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అదే విధంగా సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధిని చేసి చూపిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గుడ్లూరు మండలంలో ఇద్దరు లబ్ధిదారులకు రూ.1.55 లక్షలు, కందుకూరు రూరల్‌లో 12 మంది లబ్ధిదారులకు రూ.6.92 లక్షలు, కందుకూరు పట్టణంలో 23 మంది లబ్ధిదారులకు రూ.17.51 లక్షలు, లింగసముద్రం మండలంలో ఒకరికి రూ.42 వేలు, వలేటివారిపాలెం మండలంలో ఒకరికి రూ.31వేలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బి కృష్ణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.





# తరగతి గదులలో సమానత్వం పాటించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 18)

విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడాలంటే తప్పనిసరిగా క్రీడలు నిర్వహిస్తూ, తరగతి గదులలో సమానత్వం పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మానసిక ఆరోగ్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. భవిష్యత్తు సమాజ నిర్మాణం తరగతి గదులలోనే ప్రారంభమవుతుందనే విషయాలను అధికారులు గుర్తించాలన్నారు. విద్యార్థులను చిన్నచూపు చూడరాదన్నారు. భేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రతి విద్యార్థితో ఉపాధ్యాయులు చక్కగా ప్రవర్తించాలన్నారు. 6.7 శాతం విద్యాసంస్థల్లోనే ఆత్మహత్యల కేసులు నమోదవుతున్నాయని వివరించారు. రేపటి భావి భారత పౌరులను చక్కగా బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల్లో మానసిక స్థితి మెరుగుపరచాలని, మానసికస్థైర్యాన్ని వృత్తి చేయాలన్నారు. ఇందు కొరకు పాఠశాల, కళాశాల, కోచింగ్ సెంటర్లలో వందమంది విద్యార్థులు దాటితే తప్పనిసరిగా ఒక సైకియార్టిస్ట్ ఉండాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నైతిక విలువలను పెంపొందించాలన్నారు. మానసిక ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, పాటించాల్సిన నిబంధనలపై ప్రతి విద్యా సంస్థకు వాటి ప్రతులను పంపాలన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రతి విద్యార్థి సంస్థలో ఫిర్యాదుల విధిగా ఉంచాలని, ప్రతి రెండవ సోమవారం నాలుగో సోమవారం వాటిని అధికారులు తెరిచి చూడాలన్నారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే వాటిపై తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవాలన్నారు. మానసిక ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు, ఆత్మహత్య ఆలోచన వచ్చే విద్యార్థుల కొరకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 14416 టెలిమానస్ ను ఏర్పాటు చేసిందని కలెక్టర్ చెప్పారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు ఎవరైనా ఈ నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. 24 గంటల పాటు టెలి మానస్ పనిచేస్తుందన్నారు. జిల్లాలోని 19 డిగ్రీ కళాశాలలు, 184 జూనియర్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలలోనూ వీటిని నోటీస్ బోర్డ్ లో ఉంచాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా ఈ సేవలు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కర్మ యోగి ద్వారా ఆన్ లైన్ తరగతులు వినేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అవగాహన కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. విద్యార్థుల్లో మానసికస్థైర్యాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు ఒక గంట సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జుబేర్, కమిటీలోని అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



హాజరు శాతం పెంచేందుకే

**ఉచిత సైకిళ్ల పంపిణీ**

**ముప్పవరం పీఎస్ఎన్ సీసీ విద్యార్థులకు ఉచితంగా 110 సైకిళ్ల పంపిణీ**

**అద్దంకిలో ఇప్పటి వరకు 5,100 మందికి సైకిళ్ల అందజేత**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 18)**

ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలోని పీఎస్ఎస్సీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 110 మంది విద్యార్థులకు ఇటలీకి చెందిన ఐ.ఎస్.పీ, ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 16,300కు పైగా టీచర్ పోస్టులను డిఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. పాఠశాలకు దూరం కాకుండా, తరగతులకు గైర్హాజరు కాకుండా ఉండేందుకు, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించేందుకు సీఎస్ఆర్ నిధుల సహాయంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఆయన చెప్పారు. అద్దంకి నియోజక వర్గ పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 5,100 మందికి పైగా విద్యార్థులకు ఇప్పటి వరకు సైకిళ్లను ఉచితంగా అందించామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఇందులో అద్దంకి జూనియర్ కళాశాల విద్యార్థుల కూడా ఉన్నారని గుర్తు చేశారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహకారంతో ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. (తరువాయి 4లో...)

## వాటర్ షెడ్ పనుల్లో ఉత్తమ పని తీరు జాతీయస్థాయిలో రెండో స్థానం

**కేంద్ర జలశక్తిశాఖ మంత్రి పాటిల్ చేతుల మీదగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజాబాబు**

# ప్రకాశం... భేష్ !!

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)**

వాన నీటిని ఒడిసిపట్టడంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహస్థితికి తీసుకురావడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే మెచ్చి, ప్రశంసా పత్రం ఇచ్చి... శభాష్ అంటూ వెన్నుతట్టి అభినందించింది. ఔను వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా రెండవ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం అవార్డును ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం, పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది.



**ఇదీ నేపథ్యం..!**

2022 - 23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులను చేపట్టారు. వాటర్ షెడ్ నిధులు, ఇతర డిపార్ట్మెంట్ల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా 'రిడ్జ్ - టు - వ్యాలీ' విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో , భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఖండిత కందకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊట కుంటలు, దగవుట్ పాండ్స్, అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా దాదాపు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిలువ చేశారు. ఇందుకుగాను 51 పనులకు దాదాపుగా రూ.97 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఈ పనులలో సాధించిన పురోగతిని తెలియజేసేలా డాక్యుమెంటేషన్ చేయించి గత ఏడాది అక్టోబర్లో కేంద్రానికి నామినేషన్ పంపించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.50 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పీ.డీ. జోసెఫ్ కుమారును కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరిట జరిగే సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)**

ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని, ఫ్రాడ్ కాల్ స్కామ్ ల ద్వారా సైబర్ మోసగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని వివిధ మార్గాల ద్వారా సేకరించి, మీ పేరు, చిరునామా , ఆధార్ నెంబర్ తో మీ పిల్లలు, భర్త, కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్‌లో మోసం జరిగిందని, బ్లూ ఫిల్మ్ చూస్తున్నారని, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్, వీడియో కాల్ చేసి అసలు అధికారుల్లా ప్రవర్తిస్తూ మీతో మాట్లాడుతారు. అచ్చం పోలీస్ ఇతర గవర్నమెంట్ అధికారులా మాదిరి పోలీస్ డిపార్టుమెంటు లోగోస్ కనపడేలా, సెట్టింగ్ వేసిన పోలీస్ స్టేషను మరియు కోర్ట్ ల నుండి పోలీస్ యూనిఫామ్, కోర్టు జడ్జి డ్రెస్ లో కనిపిస్తూ మీతో మాట్లాడి, ఇంటరాగేషన్ చేస్తున్నట్లుగా నటిస్తూ, ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగి భయపెడుతూ, మీ బ్యాంక్ అకౌంట్లను కూడా ఫ్రీజ్ చేస్తామని, ఆర్‌బీఐ నుంచి అనుమతి తీసుకొచ్చామని చెప్పి నకిలీ లెటర్ చూపిస్తూ మీ అకౌంట్ లో ఉన్న డబ్బుని పోలీస్ డిపార్టుమెంటు ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయాలంటూ అకౌంట్ వివరాలు చెప్తారని, నేరం చేయలేదని రుజువు అయ్యాక, ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని నమ్మించి సైబర్ మోసగాళ్లు మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారన్నారు. కావున ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు గాని, సీబీఐ, కస్టమ్స్, విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి భయపెట్టి, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్, ఇతర వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వొద్దని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సూచించారు. ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరని, అలా మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

## మార్కాపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 18)**

మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ కు అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అప్పటికప్పుడుకే అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలు పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రజా దర్బార్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల సమస్యలు తీర్చడమేనన్నారు. కొన్ని సమస్యలు ఇప్పటికిప్పుడే పరిష్కరించామని, మరికొన్ని (తరువాయి 4లో...)

# రైతులకు రెండో విడత ఆర్థిక సాయం కార్యక్రమం

**విజయవంతం చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ పిలుపు**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 18)**

అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత ఆర్థిక సహాయ కార్యక్రమంలో నిర్వహించవలసిన పనులపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కాలంలో పెట్టుబడిన తీర్చడంలో రైతులకు మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతు కుటుంబాలకు, ఆర్ఓఎఫ్ఆర్ భూమి సాగుదారులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి 14 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి 6 వేల రూపాయలు మూడు విడతలగా ఖరీఫ్,రభీ, వేసవి కాలంలో ఆర్థిక సహాయం అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 2025 సంవత్సరం ఆగస్టు 2వ తేదీన ప్రారంభించబడి మొదటి విడత నగదును రైతు కుటుంబాలకు అందించినట్లు ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీన నిర్వహించుటకు ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ పథకంలో 2వ విడత కింద రాష్ట్రం నుండి 5 వేలు కేంద్రం నుండి 2 వేలు మొత్తం 7 వేల రూపాయలు లబ్ధిదారులకు అందజేయబడుతుందని, ఈ మొత్తాన్ని పల్లెల్లో మోడీ డబ్బు అని పిలవబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో, నియోజకవర్గస్థాయిలో, మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. (తరువాయి 4లో...)



## పొదిలి సిఐ రాజేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 18)**

పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం రాజేష్ కుమార్‌ని మంగళవారం ఆయన కార్యాలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు బిజెపి నేతలు గౌరవార్థం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పొదిలి మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ భాషా, స్థానిక బిజెపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసరావు, నూతక్కి నాగేశ్వరరావు, పువ్వాడ నారాయణ, ఎస్‌కె రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### సిడిపిఓ సరోజిని, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్





**(షణ్ముఖ వెలుగు, పీసిపల్లి, నవంబర్ 18)**

ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగిస్తే అట్టివారి పై కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ సరోజిని అన్నారు. మంగళవారం బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బాలల హక్కులపై పెదఇర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సుభాన్ అధ్యక్షతన స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సరోజిని, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్‌లు మాట్లాడుతూ విద్య హక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభిప్రాయం తెలిపే హక్కు వంటి హక్కుల పై అవగాహన కల్పించినారు. బడి ఈడుగల పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని 14 సంవత్సరాల లోపు వయస్సు గల వారి చేత పనులు చేపిస్తే నేరమన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం వస్తే స్వచ్ఛంద సంస్థలు, ఐసిడిఎస్ సిబ్బంది, పోలీస్ శాఖకు 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాలలోపు ఆడ మగ ఎవరైనా శారీరకంగా మానసికంగా లైంగిక వేధింపులు గురి చేస్తుంటే అట్టివారిపై ఫోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సుభాన్, సిడిపిఓ సరోజినిల ఆధ్వర్యంలో స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ విద్యాభివృద్ధికి చేస్తున్న కృషికి ఘనంగా సన్మానించారు. అన్నపరెడ్డిపల్లి అంగన్వాడి కార్యకర్త ఎల్ సఫల లైబ్రరీకి బుక్స్ అందజేసినందుకు సఫలకి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుమతి, కార్యకర్తలు కరణం లక్ష్మీ, చెన్నారెడ్డి రవణమ్మ, తిరిగినేని మహాలక్ష్మి, బి బుజ్జి, కె రత్తమ్మ, బి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి





విద్యార్థులందరూ ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. సైకిళ్ల పంపిణీ తరువాత పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని మంత్రి గొట్టిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా జాతీయ రహదారులపై సైకిళ్లతో ప్రయాణించేప్పుడు అప్రమత్తంగా ఉండాలంటూ విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రమాదాలు జరగకుండా, రోడ్డుకు పక్కగా వెళ్లేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలంటూ ఉపాధ్యాయులను ఆదేశించారు. సైకిల్ ప్రయాణాలపై తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు తగు జాగ్రత్తలు చెప్పాలంటూ మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానిక నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**రూ.85 లక్షలతో ఉప్పలపాడు అనుసంధాన రహదారి...**

పల్నాడు జిల్లా, నరసరావుపేట: నియోజకవర్గంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో నరసరావుపేట-వినుకొండ ఆర్ అండ్ బి రోడ్డుకు అనుసంధానంగా యన్.టి.ఆర్ కాలనీ వరకు నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డుకు పల్నాడు ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే అరవింద్ బాబు, ఎంపీ కృష్ణదేవరాయలుతో కలిపి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.85 లక్షల నిధుల ద్వారా ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు.

# రైతులకు రెండో విడత ఆర్థిక సాయం కార్యక్రమం

జాతీయస్థాయి కార్యక్రమాన్ని మధ్యాహ్నం 1 గంటకు తమిళనాడులోని కోయంబత్తూర్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అదేవిధంగా రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్ కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలో అదే సమయానికి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ రెండో విడత పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అన్ని రకాల పంటలు పండించే రైతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 326 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయని, ప్రతి రైతు సేవా కేంద్రంలో భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రసంగ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయుటకు ప్రతి ఆర్ఎస్కే కేంద్రంలో స్మార్ట్ టీవీ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో సుమారు 100 నుండి 300 మంది రైతులు ఆసీనులు అయ్యే విధంగా కుర్చీల అమరికా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, ఉద్యానవన,సెరికల్చర్ రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద ఆర్థిక సహాయం పొందుటకు ప్రతి రైతు కనీసం 10 సెంట్లు భూమిని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ప్రతి రైతు కుటుంబానికి లబ్ధి చేకూరుస్తుందని ఆయన తెలిపారు. రైతు కుటుంబం అంటే భర్త, భార్య, పిల్లలతో కూడిన కుటుంబం అని ఆయన వివరించారు. ఈ పథకం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న రైతు కుటుంబాలకు, రాజ్యాంగ పదవులను నిర్వహిస్తున్న వారికి, రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులకు, పదవి విరమణ పొంది నెలసరి పెన్షన్ 10000 లేదు అంతకంటే ఎక్కువ పొందుతున్న పెన్షనర్లు, ఆదాయం పన్ను చెల్లించే వ్యక్తులు, భూములను గృహాలుగా ఆక్వా కల్చర్గా లేదా ఏదైనా ఇతర వ్యవసాయ వినియోగంగా మార్చిన వ్యక్తులకు ఈ పథకం వర్తించదని ఆయన తెలిపారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత ఆర్థిక సహాయమును ప్రతి లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ కు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గ్రామ, మండల స్థాయి అధికారులకు పలు సూచన చేశారు. ఎక్కడ కూడా పిజిఆర్ఎస్ నందు ఈ విషయమై అర్జీలు రాకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి, మండల స్థాయి కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, వారికి ఆహ్వాన పత్రాలను అందజేయాలని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో 1,60,441 మంది లబ్ధిదారులు ఉన్నారని,రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయం 26 కోట్ల 98 లక్షల 50 వేల రూపాయలని, రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద లబ్ధిదారులకు 3135.01 కోట్ల రూపాయలు ఏక మొత్తంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రభుత్వాలు రైతుల కోసం చేసే ఇటువంటి ప్రయోజనకర కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహణ, కార్యక్రమంలో చర్చించాల్సిన విషయాలపై జిల్లాస్థాయి,మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా, మండల, గ్రామస్థాయి కార్యక్రమాలను ఫోటో చిత్రీకరణ చేసి ఆయా ఫోటోలను అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అధికారులందరూ సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికంగా గౌడ్,ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, మార్క్‌ఫెడ్ డిఎం కరుణశ్రీ, జిల్లా కోఆపరేటివ్ అధికారి శాంసంగ్, సేంద్రీయ వ్యవసాయ డిపిఎం హుస్సేన్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వేణుగోపాల్, వీక్షణ సమావేశం ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని మండల తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన







సమస్యలు వచ్చే 15 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. పరిష్కారం కాని సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదు అర్జీదారులకు తెలియజేస్తామన్నారు. వైసిపి నాయకులకు పని పాట లేక తమ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని, తమ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిత్యం కష్టపడి రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారిస్తున్నారన్నారు. అది చూసి ఓర్వలేక కోటి సంతకాలు అంటూ వైసీపీ నాయకులు రోడ్డు మీద పడ్డారన్నారు. ఇక మీ ప్రభుత్వం ఎప్పటికీ రాదని, అది గుర్తుంచుకోవాలన్నారు.

# పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పరువు నష్టం దావా వేస్తా

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరిక

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 18)**

తాను చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం పై అర్థరహిత, అవాస్తవ అంశాలతో పిచ్చి ప్రేలాపనలు చేస్తే పరువు నష్టం దావా వేయడానికి వెనుకాడబోనని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 25 సంవత్సరాల నుండి స్థిరాస్తి వ్యాపారంలో ఉన్నానని, 2017లో 27 ఎకరాలు తెలంగాణ కృష్ణారెడ్డిపేటలో కొనుగోలు చేసి, ఎండీఏలో పర్మిషన్స్, హెచ్ఎండిఏలో అప్రూవల్స్ పరిపూర్ణంగా తీసుకొని వ్యాపారం చేయడం జరిగిందన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సబబు కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. తన లేఔట్లకు అన్ని అనుమతులు ఉన్నాయని, వ్యాపారాన్ని నిబద్ధతో, అంకితభావంతో చేయడం జరుగుతుందన్నారు. తాను 100 ఎకరాల లేఔట్లను హెచ్ఎండిఏ అనుమతులకు లోబడి, ప్రభుత్వ నియమ నిబంధనలతో వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. దీని పై లేనిపోని రాద్ధాంతాలు చేస్తే కోర్టు మెట్లక్కవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యేకి ఏదో ఒక విధంగా చెడ్డ పేరు తేవాలని దుగ్ధతో కొంతమంది ఉన్నారని, ఇది సబబు కాదని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎవరు, ఎలాంటి సలహాలు ఇచ్చినా తాము తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గ అభివృద్ధి తమ ప్రథమ ప్రాధమ్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. పట్టణంలో రోడ్ల వెడల్పు పనులు వేగంగా జరుగుతున్నాయని, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి సంక్రాంతి పండుగ లోపే ప్రజలకు కానుకగా అందించబోతున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద రేపు డబ్బులు విడుదల చేస్తున్నారని అన్నారు. అలాగే ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం కింద 90 కోట్లను విడుదల చేశారని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బి కృష్ణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, సిహెచ్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం ఆత్మగౌరవం దక్కాలంటే కులగణన జరగాల్సిందే

## గాడ్సే వారసుల పాలనలో సంక్షోభంలో ప్రజాస్వామ్యం
## రోజురోజుకు అణగారిన వర్గాల పై పెరుగుతున్న దాడులు
## ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)**
సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం తగ్గాలంటే జనగణనలో కుల గణన చేపట్టి, ఆయా వర్గాలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలలో ప్రాతినిధ్యం వహించేలా రిజర్వేషన్ కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం, దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాత పాలన సాగుతుందన్నారు. అణచివేత, అంటరానితనం, కుల, మత వివక్ష, హింస పెట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కను సన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం ఎస్సీలపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, ఎస్టీలపై 12,960 కేసు నమోదు అయ్యాయని, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగటం పెరగటం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడటం అందరం చూసామన్నారు. మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టి, రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్ట కొట్టేలా, అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని, గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. తెలంగాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టి, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు



ఆమోదించిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యకు హక్కులను హరించే దుష్టశక్తులను ఐక్యంగా ఉద్యమించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 2026 జనవరి నుండి నిర్వహించే జన గణనలో కుల గణన కూడా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు బేగ్, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, బీసీ సంఘాల నాయకులు మస్తాన్రావు మాట్లాడారు. అనంతరం డిఆర్ఓ ఓబులేసు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నల్లూరి మురళి, సిపిఐ నాయకులు ముత్తన అంజయ్య, ఎస్ డి సలార్, నూనె మోహన్రావు, ఉప్పుటూరి ప్రకాష్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.








## మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 18)**
మండలంలోని మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబందించిన పంటల సాగుకు అవసరం మేరకు అన్ని రైతుసేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అలాగే పంటలకు సంబందించిన సలహాలు సూచనలుకు సంబంధించి వ్యవసాయ శాఖ అందుబాటులో ఉంటుంది అని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, ప్రియాంక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)**
నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డి.ఏ. పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ నెల 18న కేంద్ర ప్రభుత్వ పంజాబ్, అమృత్సర్ నుండి నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని వేడుకలలో జిల్లా యంత్రాంగం వారు వర్చువల్ గా కార్యక్రమం దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విద్యార్థులు, యువతతో మాదకద్రవ్యాలుకు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఈగిల్ టీమ్ అధికారులు, రిటైర్డ్ ఎస్పీ బాల్లి రవి చంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ యన్ శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఆరోగ్యకరమైన జీవనం సాగించేందుకు ప్రేరేపించే అంశాలతో రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. నిపుణులైన రిసోర్స్ పర్సన్తో విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక వర్క్షాప్ నిర్వహించబడింది. విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 1,200 మంది విద్యార్థులు, ప్రజలు పాల్గొని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 18)**
మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినారు. ఇందులో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతులు అందజేయబడునని గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరావు తెలియజేశారు.

## ఉచిత ఇసుక కోసం ఉద్యమించాలని కంభం భవననిర్మాణ కార్మిక సంఘం పిలుపు

### నేడు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా




**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 18)**
రాష్ట్రంలో నిలిచిపోయిన ఉచిత ఇసుక విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 20వ తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కంభం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. సంఘం అధ్యక్షులు బాల్లారపు రోశయ్య, ప్రధాన కార్యదర్శి షేక్. ఖాజావలి సంయుక్తంగా ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల జీవనాధారమైన పనులు ఇసుక కొరత వల్ల పూర్తిగా ఆగిపోయాయి. ముఖ్యంగా, ఉచిత ఇసుక విధానం అమలు కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వేలాది మంది కార్మికులు పనులు లేక కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఉచిత ఇసుక విధానాన్ని పునరుద్ధరించాలని, లేదంటే భవన నిర్మాణ రంగానికి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కంభం మండలం పరిధి లోని భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీలు, కూలీలు అందరూ ఈ ధర్నాలో పాల్గొని తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత ఇసుక హామీ అమలు అమలుచేయకపోగా ఇష్టారాజ్యాంగ ఇసుక ధరను పెంచి కార్మికుల కడుపు కొడుతున్నారని ఈధర్నా తో మా పోరాటం ఆగదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులు అనుమతించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 18)**



పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులు అనుమతించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కృష్ణ నది పరివాహక ప్రాంతాలలో ఇసుక లభ్యత ఉందని కలెక్టర్ చెప్పారు. కొల్లూరు మండలం జువ్వలపాలెం ఇసుక రేవులో 14.960 హెక్టార్ల ఇసుక లభ్యత ఉందని స్పష్టం చేశారు. స్థానికుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ తదుపరి ఆ ప్రాంతం నుంచి ఇసుక తవ్వడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజా అభిప్రాయ సేకరణ నిబంధన అనుసరించి వేగంగా చేపట్టాలన్నారు. ఓలేరు రేవులో ఇసుక తవ్వకాలు జరపడానికి ముందస్తు పరిశీలన చేయాల్సి ఉందన్నారు. నూతనంగా కొల్లూరు మండలంలోని చిలుమూరు, గాజుర్లంక వద్ద మూడు రేవులను గుర్తించామని చెప్పారు. సాంకేతిక నిపుణులు, కమిటీలోని ఆయా శాఖల అధికారులు కలిసి క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి అనుమతులు ఇవ్వాల్సి ఉందన్నారు. తాజాగా గుర్తించిన చిలుమూరు ఇసుక రేవులో 4.9 హెక్టార్లలో ఇసుక లభ్యత ఉందన్నారు. అలాగే గాజుర్లంక-ఏ ప్రాంతంలో 4.9 హెక్టార్లు, గాజుర్లంక-బి ప్రాంతంలో 4.9 హెక్టార్లు సిద్ధంగా ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో తవ్వడానికి అధికారికంగా అనుమతులు రావాల్సి ఉందన్నారు. వాల్టా చట్టం ఆధారంగా పర్యావరణ అనుమతులను పరిశీలించాలన్నారు. భూగర్భ జలాల సమతుల్యత పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇసుక రేవులు ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉంచాలన్నారు. వాటిని ఇంటర్నెట్ ద్వారా కలెక్టరేట్ కు అనుసందాని ంచాలన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యత జిల్లాలోని ఇసుక రేవుల వద్ద ఉందని కలెక్టర్ చెప్పారు. వాటిని చట్టబద్ధంగా వినిపించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమా వేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి బి రామచంద్ర, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డి టి ఓ పరంధామరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద గొల్లపల్లి సచివాలయంను తనిఖీ చేసిన ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 18)

మండలంలోని పెద్ద గొల్లపల్లి సచివాలయం ను ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు మంగళవారం తనిఖీ చేసారు. సచివాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ సమయపాలన పాటించవలసినదిగాను, అన్ని సర్వేలు త్వరత గతిన పూర్తి చేయవలసిందిగా సిబ్బందికి సూచనలు జారీ చేయడమైనది. విధులకు డుమ్మా కొడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విఆర్ఏ మృతి పట్ల జాలిరెడ్డి సంతాపం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 18)

మండలంలోని కరేడు గ్రామాని కి చెందిన వి ఆర్ ఏ మిడసల జయలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విధి నిర్వహణలో మృతి చెందిన జయలక్ష్మి మృతదేహాన్ని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతి బాధాకరమన్నారు. గ్రామంలో మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ఉత్తమ బిఎల్ఓ గా కూడా ఎంపికయ్యారన్నారు. ఆమె లేని లోటు తీర్చలేనిదన్నారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు. జయలక్ష్మి మృతదేహాన్ని సందర్శించిన వారిలో కరేటి కోటేశ్వరరావు, నలపరెడ్డి సుధాకర్‌రెడ్డి, రామాల కృష్ణారెడ్డి, దారా శీను, వార్డు మెంబర్ బ్రహ్మయ్య, చిట్టా మహిధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నిజాయితీగల మహిళను అభినందించిన పట్టణ ఎస్ఐ శివ నాగరాజు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 18)

గుడ్లూరు మండలం చెమిడిదిపాడుకు చెందిన గద్దె సువార్తమ్మకు కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ సమీపంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు ఒక బంగారు గొలుసు దొరికింది. వెంటనే ఆ చైన్ ను మంగళవారం ఆమె కందుకూరు పట్టణ ఎస్ఐ శివనాగరాజుకు అందజేశారు. ఆమె నిజాయితీని ఎస్ఐ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి నిజాయితీగల వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా చైన్ పోగొట్టుకున్న వారు కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో తనను సంప్రదించమని తెలిపారు. వాట్సప్ గ్రూపుల్లో ఈ విషయాన్ని ఎస్ఐ ప్రచారం చేయడంతో అదే గ్రామానికి చెందిన గంగోలు లక్ష్మి ప్రసన్న తన ఒకటిన్నర సవర చైన్ సోమవారం కందుకూరులో పోయినట్లు ఎస్ఐని సంప్రదించి వివరాలు తెలిపారు. దీంతో ఎస్ఐ శివ నాగరాజు చైన్‌ను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న చైన్ ను అందించిన గద్దె సువార్తమ్మ, ఎస్ఐ శివ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోరా?
# ధనికులకు ఒక న్యాయం..పేదలకు ఒక న్యాయమా...!

## పారిశుద్ధ్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడటం సరికాదు
## బాధితుడికి న్యాయం జరిగేంత వరకు సిపిఐ అండ ఉంటుంది
## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 18)



పేదల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మిగులుతుందని, ఎప్పటికీ వారి తీరు మారదా అంటూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కాళిదాసు వారి వీధిలో ఉన్న ఒక అగ్ర నాయకుడు సామాన్యుడిని స్థలం విషయంలో ఇబ్బంది పెడుతున్నారని మా దృష్టికి రావడం జరిగిందని తెలిపారు. చల్లా మురళీకృష్ణ యాదవ్ అనే వ్యక్తికి తాతల నుండి సంక్రమించిన ఆస్తి ఉందని దానిని వారి కుటుంబ పరిస్థితుల నిమిత్తం పలువురికి విక్రయించగా మిగిలిన స్థలంలో ఇల్లు నిర్మించుకుందామని అనుకున్న సందర్భంలో అతని స్థలం వెనక ఉన్న ఒక అగ్ర నాయకుడు అడ్డుకొని తన స్థలాన్ని ఆక్రమించుకోవడంతో పాటు మున్సిపల్ అధికారుల చేత తనను ఇబ్బందులు పెడుతున్నారని మురళీకృష్ణ చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు. జరుగుతున్న పరిణామాలపై మున్సిపల్ అధికారులు పరిశీలించి బాధితునికి న్యాయం చేయకుండా మౌనం వహిస్తూ రోజులు గడపటం వెనక మర్మమేమిటి అని ఆయన ప్రశ్నించారు. బాధితుడు స్థానిక అధికారులతో పాటు జిల్లా అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి సైతం అర్జీలను అందించడం జరిగిందని అయినా అతనికి న్యాయం జరగకపోవడం సరికాదని ఆయన అన్నారు. ధనికులకు ఒకలా.. సామాన్యులకు ఒకలా అధికారులు ప్రవర్తించడం సరికాదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు వారి తీరు మార్చుకొని సామాన్యుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమ బాట చేపట్టి బాధితుడికి న్యాయం జరిగేంతవరకు సిపిఐ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోతే దోమలు చేరి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలమయ్యే పరిస్థితులు ఉన్నాయని, గృహాల మధ్య ఒక నాయకుడు తన ఇంటి నుండి మురికి నీరు రోడ్డుపైకి ప్రవహించేలా చేస్తూ దోమలకు నిలయాలుగా రోడ్డుపై మురికిని చేరుస్తూ అక్కడ నివసించే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, మున్సిపల్ అధికారులకు తెలిపినా వాటిని అరికట్టాల్సిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకొని మురికి నీరు రోడ్డుపై రాకుండా ఉండాలని స్వచ్ఛభారత్ పేరుతో ప్రభుత్వం నిధులను కేటాయిస్తుందని అయినా చల్లా మురళీకృష్ణ పై కక్షపూరితంగా ఆ అగ్ర నాయకుడు ప్రవర్తిస్తూ రోడ్డుపైకి మురికి నీరును వదలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరికాదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు అతనిపై చర్యలు తీసుకొని అక్కడి ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారి ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

# శ్రీ హర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల

## అధ్యాపకురాలు డాక్టర్ మద్దులూరి సునీతకు డాక్టరేట్
## కళాశాలలో ఘన సత్కారం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)

శ్రీ హర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల, ఏడుగుండ్లపాడు, ఒంగోలులో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ మద్దలూరి సునీత , ఎన్ఐటీ వరంగల్ , తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టరేట్ పట్టా పొందడాన్ని పురస్కరించుకొని కళాశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. డాక్టర్ మద్దలూరి సునీత "ఎక్స్‌ప్లరింగ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ అతేంటికేషన్ ఉసింగ్ ఎలక్ట్రాకార్డిగ్రామ్ " అనే పరిశోధన అంశంపై 01-09-2021 నుంచి పరిశోధన ప్రారంభించి, 13-11-2025 నాటికి 4 సంవత్సరాల వ్యవధిలో విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధన మార్గదర్శకులుగా ప్రొ.టి. కిషోర్ కుమార్, ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈ వరంగల్ మార్గనిర్దేశనం చేశారు. పరిశోధన కాలంలో ప్రొఫెసర్ , సునీత కలసి 3 పేటెంట్లు దాఖలు చేయడం విశేషం. బోధనలో ఆమెకు 6 సంవత్సరాల అనుభవం ఉంది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, సెక్రెటరీ కరెస్పాండెంట్ గోరంట్ల కవిత , విభాగాధిపతులు పి. శ్రీదేవి , పరిపాలనా అధికారి జె.ఎన్. సురేశ్ కుమార్ తో పాటు సిబ్బంది సభ్యులు సుల్తానా, ఉమాదేవి, శిరీష, పర్వీన్, అనురాధ, పవని, రాము, పవన్, రఫీ, ఆషిల్, మనికంఠ లు సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సునీత గారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ, పీహెచ్‌డీ అనేది పట్టా మాత్రమే కాదు, అది కష్టాన్ని, సమస్యలను ఎదుర్కొని సాధించబడిన శాస్త్రీయ విజయ పతాకం. మా కళాశాల అధ్యాపకురాలు ఈ స్థాయి శాస్త్రీయ గౌరవాన్ని సాధించడం గర్వకారణం" అని అన్నారు. అదేవిధంగా హెచ్‌వోడీ పి.శ్రీదేవి మాట్లాడుతూ, "మద్దులూరి సునీత మేడం ప్రయాణం మా విద్యార్థులకు ఆదర్శం. ఆమెలాంటి పరిశోధనాత్మక దృక్పథం విద్యార్థుల్లో పెంపొందాలి. మీ స్వప్నాలకు పట్టు పట్టి ముందుకు సాగండి" అని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు డాక్టర్ మద్దులూరి సునీత కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా సిబ్బంది సభ్యులు అందరూ డాక్టర్ మద్దులూరి సునీత ని అభినందించి, భవిష్యత్ పరిశోధన, సేవా కార్యక్రమాలకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహా మహిమాన్వితం గాయత్రి నామ స్మరణం
# ఘనంగా విశ్వ కళా భారతి వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)



24 బీజాక్షరాలు గల గాయత్రి మహా మంత్రం అత్యంత మహా మహిమాన్విత మైనదని అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధర శర్మ పేర్కొన్నారు. ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన సంస్థ 24వ వార్షికోత్సవ సభ భాగవత పద్యాల ఆలాపనతో రంగస్థలం కళాకారులు మార్తాటి ఈశ్వరి గోపాల్ రావు రంగస్థల పద్యాలాపనతో ఇలపావులూరి శేష శ్రీధర్ శర్మ గాయత్రి నామ వైభవ వివరణతో ప్రేక్షకులకు జ్ఞానానందాన్ని కలుగ చేసింది. శేష శ్రీధర్ శర్మ గాయత్రి మంత్ర జపం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, గాయత్రిని విశ్వామిత్రుడు ఎలా దర్శించగలిగాడు. గాయత్రి 24 తత్వాలు వాటి ప్రయోజనాలు వంటి ఎన్నో అంశాలను వివరించారు. అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ చేస్తున్న సాహిత్య కృషిని వక్తలు అభినందించారు. ఎన్వి సీతారామశర్మ, ఉషశ్రీ జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా ఖజానా శాఖ అధికారి అన్నా పంతుల జగన్నాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథ పాలకురాలు కాళహస్తి సంపూర్ణ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యక్రమాలను నిర్వహించే వారికి తమ సంపూర్ణ సహకారాన్ని అంద చేస్తామని హామీ ఇచ్చారు. మార్తాటి ఈశ్వరీ గోపాలరావును విశ్వ కళా భారతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. జిల్లా ఖజనా శాఖ అధికారి అన్నాపంతుల జగన్నాథరావు, జంధ్యాల కామేశ్వరి, తదితరులు పోతన విరచిత భాగవత పద్యాలను హృద్యంగా మృదు మధురంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారు, విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ అయిదులను అతిథులను ఘనంగా సత్కరించారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 17)

భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధారికత మంత్రిత్వ శాఖ వారి ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంటు ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" ఐదు సంవత్సరాలు నిండిన సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ ప్లెడ్జ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టర్ సీహెచ్ సువార్త మాట్లాడుతూ విద్యార్థులంతా మత్తు పానీయాలకు దూరంగా ఉండి విద్య మీదనే తమ దృష్టిని కేంద్రీకరించి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం రమాదేవి (ప్రిన్సిపాల్ –బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ) పాల్గొన్నారు. బి వెంకటేశ్వర్లు (ఎక్సైజ్ సూపరింటెండెంట్) మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఎండి సాధిక్ (జిల్లా సైన్స్ అధికారి) మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విలువలు, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అవలంబిస్తూ మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని కోరారు. కే శ్రీనివాసరావు (రూరల్ సీఐ బాపట్ల) తమ ప్రసంగంలో మత్తు పదార్థాలు సేవించే వారికి చట్టపరంగా తీసుకొనే చర్యల గురించి తెలియజేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డి నిరంజన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులంతా చక్కటి క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రముఖ ట్రైనర్, సైకాలజిస్ట్ పీ. అన్వేష్ మాట్లాడుతూ ఇంద్రియ నిగ్రహం మీద పట్టు సాధించడం ద్వారా మత్తు నుండి దూరంగా ఉండవచ్చునని సూచించారు. మరొక ట్రైనర్ యస్ డి మతీన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మనిషిని శారీరకంగా, నైతికంగా, సామాజికంగా, ఆర్థికంగా దిగజారుస్తాయని వాటి బారినపడి జీవితాన్ని నరకమయం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ప్రతినిధులు దుర్గాప్రసాద్, సురేష్ , పాల్గొన్నారు . డీ.ఎస్. రజని ( ప్రిన్సిపాల్– ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల వెదుళ్ళపల్లి ) పాల్గొన్నారు. చైతన్య కళాంజలి రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (ఇంటిగ్రేటెడ్ రిహబిలిటేషన్ సెంటర్ ఫర్ అడిక్ట్స్) ఎస్ డి నాగూర్ బాష మాట్లాడుతూ తమ రిహాబిలిటేషన్ సెంటర్ నందు మత్తు పదార్థాలకు బానిస అయినటువంటి వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో పూర్తి ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలతో వైద్య , మానసిక చికిత్సలను అందించడం ద్వారా ఆ జాడ్యం నుండి విముక్తుల్ని చేసి వారిని సాధారణ వ్యక్తులుగా మార్చటం జరుగుతుందని ఎవరైనా ఈ విధంగా మత్తు పానీయాలకు బానిసలు అయిన వ్యక్తులు ఉంటే వారిని తమ సెంటర్లో చేర్పించవలసిందిగా కోరారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు 4200 మంది ఈ ప్లెడ్జ్లో పాల్గొన్నారు.



# చంద్రబాబు పర్యటన వల్లన ఒరిగేదేంటి

## కడప, రాయలసీమ జిల్లాలకు నిధులు రాబట్టడంలో ఈ ప్రాంత కూటమి నేతలు విఫలం
## డిసెంబర్ 6, 7 రాష్ట్ర మహాసభలలో రాయలసీమ జిల్లాల అభివృద్ధికి వేదిక కాబోతున్నాయి
## కడప జిల్లా అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారుతారు
## సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 18)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన వలన ఒరిగిందేమీ లేదని కడప జిల్లాలతో పాటు రాయలసీమకు నిధులు రాబట్టడంలో ఈ ప్రాంత టిడిపి నేతలు వైఫల్యం చెందారని, కడప రాయలసీమ (జిల్లాల) అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారతారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య హెచ్చరిక చేశారు. మంగళవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయి 17 నెలలైనా కడపకు ముచ్చటగా మూడోసారి వస్తున్నారని ఆయన రాక వల్ల కడపకు గాని రాయలసీమ జిల్లాలకు గాని ఒరిగిందేమిటని ప్రశ్నించారు. వచ్చిన ప్రతిసారి ఏదో ఒక హామీ ఇవ్వడం ఆ తర్వాత దాని గాలికి వదిలేయడం దీనికోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. కడపలో 8 నెలల క్రిందట మహానాడు జరిపి పూర్తి అవుతుందని ఈ మహానాడులో లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పది రోజులలో కడప ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఆరోజు చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఉక్కు పరిశ్రమ శిలా పథకాల పరిశ్రమగా మారిపోయిందని తప్ప దానివల్ల కడప ప్రజలకు రాయలసీమ ప్రజలకు ఎటువంటి లాభము చేకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంపాదన సృష్టిస్తామని వాగ్దానం చేసి అధికార పీఠం చేదకిచ్చుకున్న తర్వాత బడుకు బలహీన వర్గాలు ఎస్సీలు, ఎస్టీలు వాళ్ల సంక్షేమ పథకాలను ఆపేసి సంపదను సృష్టిస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలను ప్రైవేటు యాజమాన్యంతో నడుపుటకు పూనుకొని అందులో భాగంగా రాయలసీమలో ఉన్న నాలుగు మెడికల్ కాలేజీలను మొదటి దశలోనే ప్రైవేట్ పరం చేయడానికి చంద్రబాబు నాయుడు గారికి మనసు ఎలా వచ్చిందని వారు అన్నారు. విభజన చట్టంలోని హామీల ప్రకారం 2014లో ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారం రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప జిల్లా ఒక సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పి పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ రకంగా ఆర్థిక వనరులను పెంచుతామని చెప్పి ఈరోజుటికి కూడా వాటిని అమలు చేయకపోగా మరో రకంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేయడానికి ఎలా మనసు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. సంపదను సృష్టించడం అంటే ఇదేనా అని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆ తర్వాత రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరారు. ఈ 17 నెలల సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష పార్టీలపైన కక్ష సాధింపు చర్యలలో భాగంగా అక్రమంగా కేసులు పెట్టడం, పోలీస్ స్టేషన్లకు పంపడం, రిమాండ్ కు తరలించడం ఆ రకంగా మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేయడానికి సమయం సరిపెట్టారని వారు ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీ ఈ రెండు కార్పొరేషన్ నిధుల ద్వారా ఆ కులాలకు రావలసిన లోన్లు ఆగిపోయాయని పేద బడుగు బలహీన వర్గాల వైద్యం కోసం



ఆసుపత్రికి వెళితే అక్కడ ఆరోగ్య శ్రీ కనుమరుగైపోయిందని ఇలాంటివి చాలా చంద్రబాబు నాయుడు హయాంలోనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారికి అందాల్సిన అన్ని సదుపాయాలను గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని మళ్లీ మీరు కడపకు వస్తున్నారని ఇందుకు మీరు సమాధానం చెప్పాలని చంద్రబాబు నాయుడు గారిని సూటిగా ప్రశ్నించారు. మహిళా అనే సానుభూతితో కడపలో ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక శాసనసభ్యులు మాధవి రెడ్డి గారు అనేక విమర్శలు ఎదుర్కొంటున్నారని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రజల్లో చాలా చులకన భావన ఏర్పడిందని ఆయన తెలిపారు. ఇదే కొనసాగితే 2029 ఎన్నికలలో కడప తో పాటు రాయలసీమ జిల్లాలలో టిడిపి ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్తారని వారు హెచ్చరిక చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 6 ,7 కడప నగరంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో కడప రాయలసీమ అభివృద్ధిపై ఈ జిల్లాల నిధులు రాబట్టే దానికోసం ఒక అజెండాను రూపొందించి భవిష్యత్తు పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ ,చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే .జకరయ్య, బి .అనిల్, ఏరియా కమిటీ సభ్యులు కే. బాబు, రామరాజు, విజయరావ్, జయరామరాజు, నారాయణ, చంద్రపాల్, మహబూబ్ బాషా, శివరాం , పాండు, ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు

# నారాయణ పాఠశాలలో ఎన్పీఎల్

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 18)

బద్వేల్ స్థానిక తెలుగు గంగాకాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు నారాయణ ఈ కిడ్జ్ విభాగం నందు ఎన్పీఎల్ నారాయణ ప్రీమియర్ లీగ్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు క్రీడా దుస్తులు ధరించి వివిధ విభాగాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి దులుగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి గారు,పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శాంతికి చిహ్నమైన పావురాలను స్వేచ్ఛగా గాలిలోకి ఎగురవేశారు. క్రీడా పోటీలకు ప్రారంభానికి గుర్తుగా కాగడాను వెలిగించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక వికాసం కలుగుతుందని తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, కోఆర్డినేటర్లు వినోద్, ఇందిరా, స్వాతి, అకాడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, రాజేశ్వరి, భారతి, ఏ ఓ శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8ల ఎంక్వయిరీలు పూర్తిచేయాలి

## జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో భాగంగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8లు వారం రోజులలో ఎంక్వయిరీలు పూర్తిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఒంగోలు నియోజక వర్గానికి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి సూపర్వైజర్లు, బిఎల్ఓ లతో జరిగిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పాల్గొని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన లో భాగంగా 2002 సంవత్సరము యొక్క ఓటరు లిస్టులోని పేర్లు, ప్రస్తుతం 2025 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు లోని పేరులకు మ్యాప్పింగ్ ప్రక్రియ చేయాలన్నారు. చేయాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8 లు వారం రోజులలో ఎంక్వయిరీలు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ , ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు, కొత్తపట్నం తహసిల్దార్లు మధుసూధనరావు, శాంతి, ఎఈఆర్ఓలు రామానాయుడు, సలోమి, భూపాల్రెడ్డి, రాజశేఖర్రావు, బాబురావు, సుధాకర్రావు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 18)

శాఖా గ్రంథాలయం తర్లుపాడు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం గ్రంథాలయంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సీనియర్ అండ్ జూనియర్ విభాగాలుగా ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగినట్లు తర్లుపాడు గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి తెలిపారు. అలాగే మ్యూజికల్ చైర్స్ గేమ్స్ డస్టర్ గేమ్స్ బాలికలకు స్కిప్పింగ్ గేమ్స్ జరపడం జరిగింది. ఈ కార్యక్రమాలకు వివిధ పాఠశాలల నుండి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు గ్రంథపాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. బుధవారం గ్రంథాలయంలో వివిధ పాఠశాలల బాలికలకు ముగ్గుల పోటీలు, అలాగే వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్ పోటీ కార్యక్రమం గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కనుక ప్రధానోపాధ్యాయులు అందరూ ముగ్గుల, క్విజ్ పోటీలకు తమ పాఠశాలలో నుండి విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించి గ్రూపులుగా ఏర్పాటు చేసి పంపాలని కోరారు.

# దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 18)

దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాప్త ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపునిచ్చింది అని అందులో భాగంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు తెలిపారు. అనంతరం ఏవో కు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో-2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, షెడ్యూల్డ్ తెగల (ఎ) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చు తునక మాత్రమేనని, మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా నడుంకట్టాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయని, గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారన్నారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందన్నారు. మన ఆంధ్రప్రదేశ్ లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మ గౌరవం కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, ఉప్పుటూరి మాధవరావు, చేపూరి దుర్గాప్రసాద్, కల్వకురి హరిబాబు, బొల్లోజుల బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, సుభాను తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ - కిసాన్ స్కీమ్‌పై ఎమ్మెల్యే ముత్తుముల సమీక్ష




(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 18)

అన్నదాత సుఖీభవ - కిసాన్ స్కీమ్ రెండవ విడత విడుదల సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గంలోని వ్యవసాయశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గంలో రెండవ విడతలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 37,649 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.18.82 కోట్లు, అలాగే పీఎం కిసాన్ పథకం ద్వారా 32,762 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున మొత్తం రూ.6.55 కోట్లు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని గిద్దలూరు మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. లబ్ధిదారులు అందరూ కార్యక్రమానికి హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని రైతులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వృత్తిలో క్రమశిక్షణ-పనిలో సేవాభావం

### పోరుమామిళ్ల సిఐ డి శ్రీనివాసులు

### బదిలీ అయిన సిఐని స్వగృహం నందు కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



(షణ్ముఖ వెలుగు, పోరుమామిళ్ల, నవంబర్ 18)

పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా గత 15 నెలలుగా ప్రజా భద్రత, శాంతిభద్రత పరిరక్షణ, నేర పరిభవం నియంత్రణ, గ్రామీణ ప్రజల్లో చట్టంపై అవగాహన కల్పించడంలో విశేష సేవలు అందించిన సిఐ డి శ్రీనివాసులు తాజా బదిలీల్లో రైల్వే కోడూరు సిఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ బి ఫణిరావులు శ్రీనివాసులు ను ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలుసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పట్ల ఆయన చూపిన కఠిన వైఖరితో పాటు, ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ సమస్యల పరిష్కారంలో మానవీయ విలువలను ప్రదర్శించారు. అధికారంలో క్రమశిక్షణను, సేవలో మనిషితనాన్ని కలిపిన అరుదైన పోలీసు అధికారి. ఇలాంటి సేవాభావం ఉన్న అధికారులు సమాజానికి ఆదర్శప్రాయులు అని ప్రశంసించారు. అదే సందర్భంలో స్థానిక ప్రజలు కూడా భావోద్వేగంతో మాట్లాడుతూ

నేర నియంత్రణ, పెద్ద, చిన్న సమస్య ఏదైనా స్వయంగా స్పందించి పరిష్కారం చూపే నాయకత్వం ఆయనది. ఎప్పటికీ మర్చిపోలేని అధికారిగా గుర్తుండిపోతారు అని అభినందించారు. నూతన పదవిలోనూ అదే నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## జిల్లాలో 1,60,441 మంది రైతులకు రూ.107.2 కోట్లు

### ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 18)

అన్నదాత సుఖీభవ పి.యం.కిసాన్ పథకం రెండో విడత నగదు ను కేంద్ర ప్రభుత్వము విడుదల చేయడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు బాపట్ల నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల జిల్లాలోని 1,60,441 మంది రైతులకు రూ.107.2 కోట్లు ను రైతుల బ్యాంక్ ఖాతాలకు జమచేయుచున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోను, 326 రైతు సేవ కేంద్రాలో రెండోవ విడత అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అర్హులైన రైతులందు కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## లక్షద్వీప్‌లో గృహ-పట్టణ పథకాల పై చర్చలు జరిపిన మాగుంట




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 18)

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌లో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పథకాల అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర పాలిత ప్రాంత లక్షద్వీప్ ప్రభుత్వం, రాష్ట్ర గృహ -పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్ధికశాఖ మంత్రిత్వ, కవరట్టి స్మార్ట్ సిటీ, హడ్కో, యన్.బి.సి.సి., కెనర బ్యాంకు, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించి స్వచ్ఛ్ భారత్ మిషన్ - అర్బన్, అమృత్, పి.యం.ఆవాస్. యోజన, పి.యం.ఎస్.వి.ఏ.నిధి పథకాలు, కార్యక్రమాల పనితీరు - పురోగతి, కవరట్టి స్మార్ట్ సిటీలోని ఐ.సి.సి.సి - ఎస్.పి.వి. నిర్వహణ, హడ్కో - యన్.బి.సి.సి పనితీరు పై చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 సర్వేను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 18)



ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 (ఆవాస్ 2024) సర్వే ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. ఆవాస్ ప్లస్ 2024 సర్వేలో ప్రజలు వారి పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం అందించే గృహాలను పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. ఆవాస్ ప్లస్ సర్వేను గ్రామ సచివాలయం సిబ్బంది గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి ఈ సర్వేను నిబద్ధతతో పూర్తి చేయాలని ఆయన అన్నారు. లబ్ధిదారుల ఫోటోలను యాప్ లో నిక్షిప్తం చేయాలని ఆయన అన్నారు. ఈ విషయమై ప్రతిరోజు ఒక మండలాన్ని తనిఖీ చేయాలని ఆయన పిడి హౌసింగ్ను ఆదేశించారు.తీర ప్రాంతాలలోని ప్రతి గృహానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఐ విఆర్ఎస్ లో ఇంటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా అనే విషయమై ఒక ప్రణాళిక నిర్వహించుకుని, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈఓ లు, డి యల్ డి వో లు ప్రతిరోజు ఒక గ్రామాన్ని సందర్శించాలని, జిల్లాలోని పంచాయతీలలో ఏరోజుకారోజు అధికారులు గ్రామపంచాయతీలను పర్యవేక్షిస్తూ స్వచ్ఛత గురించి సూపర్ విజిట్ చేయాలన్నారు. స్వచ్ఛత లో ప్రతి గ్రామంలో 100% అభివృద్ధి కనపడాలని ఆయన అన్నారు. స్వచ్ఛతా కార్యక్రమంలో వెనుకబడి ఉన్న పంచాయతీల ఎంపీడీవోలకు షో కాజ్ నోటీసులు అందజేయాలని, మొదటి స్థానంలో ఉన్నవారికి ప్రశంసలు అందించాలని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ పై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాకు మంజూరు సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో సామాజిక మరుగుదొడ్ల అవసరతను గుర్తించి తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలన్నారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సమర్ధంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరాలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద మంజూరైన పనులను అధికారులు వారాలలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకం కింద ఎంపికైన 56 గ్రామాలలో ఎక్కువగా ఎస్సీ జనాభా ఉన్నట్లు చెప్పారు. ఆయా గ్రామాలు అభివృద్ధి జరగాలంటే గ్రామస్థాయి అభివృద్ధి ప్రణాళిక విధిగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన నిధులను ఖర్చుపెట్టి వాటికి సంబంధించి నివేదికలను ఫోటోలను అందజేయాలని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. ఇందు కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. కొత్తగా మంజూరు కాబడిన కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ పండ్లను ఇంకా ప్రారంభించకూడదు కారణాలపై ఆయన ఎంపీడీవోలు ఆరా తీశారు. గ్రామంలోని అన్ని ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని ఆయన అన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ విషయమై డీఎల్డీవోలు గ్రామాలను తనిఖీ చేయాలని ఆయన అన్నారు. స్వామిత్వ సర్వేని వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఎంపీడీవోలకు రోజువారీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసే విధంగా పని చేయాలన్నారు. జిల్లాలోని పురపాలక సంఘ పనితీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పురపాలక సంఘంలో కమ్యూనిటీ టాయిలెట్ల అవసరతను గుర్తించి వాటికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అన్నారు. గోకులాల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలన్నారు. కుక్కల అభివృద్ధి నివారణకు వ్యాక్సిన్లు వేయాలని ఆయన అన్నారు. కొడిశపాడు మండలంలో కుక్కల సమస్యను నివారించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పందుల కొరకు స్థల సేకరణ చేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించి టాప్ లో ఫోటోలను అప్లోడ్ చేయాలని, ఈ ఫోటోలను స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం అనంతరం వెంటనే యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వీక్షణ సమావేశం ద్వారా సిపిఓ షోరూం రాజు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com